సామాన్యుడి ఆయుధం
# తెలంగాణ ప్రభ
డిజిటల్
సోమవారం, ఆగస్టు 19, 2024

WANTED
సమాజంపై అవగాహన, బాధ్యత కలిగి నిజాన్ని నిర్భయంగా రాయగలిగి, మంచికోసం పని చేయ గలననే నమ్మకం ఉన్న ప్రతి ఒక్క రిపోర్టర్‌కి
'తెలంగాణ ప్రభ డిజిటల్ పత్రిక'
ఆహ్వానం పలుకుతుంది. అనుభవం ఉన్న వారికి ప్రాధాన్యం.. కొత్త వారికి అవకాశం కల్పిస్తున్నది.
ఆసక్తి కలిగిన వారు సంప్రదించండి
సెల్: 99854 44342



తెలంగాణ ప్రభ, (వరంగల్ ప్రతినిధి) : మహబూబాబాద్ జిల్లా కొత్తగూడ మండలంలోని ముసలమ్మ దేవాలయంలో ఆదివారం ఏసీబీ అధికారులు దాడులు నిర్వహించారు. గుంజేడు ముసలమ్మ దేవాలయంలో ఈవోగా పని చేస్తున్న భిక్షమాచారి ఆలయ పరిధిలో పూజా సామగ్రి దుకాణం నిర్వహించే నల్లపు సాంబయ్య అనే వ్యక్తి వద్ద డబ్బులు డిమాండ్ చేసినట్లు తెలుస్తున్నది. ఈ క్రమంలో బాధితుడు ఏసీబీని ఆశ్రయించగా.. పక్కా ప్లాన్ ప్రకారం ఈవోని పట్టుకున్నారు. రూ.20వేలు ఇస్తుండగా ఏసీబీ అధికారులు పట్టుకున్నారు. ఇదిలా ఉంటే హన్మకొండలోని ఈవో నివాసంలోనూ దాడులు చేసి సోదాలు చేశారు. ఈ దాడుల్లో ఆలయానికి సంబంధించిన పలు సామగ్రి లభించింది.అక్రమాస్తులతో భారీ ఎత్తున ఆస్తులు కూడబెట్టినట్టు ఏసీబీ గుర్తించింది. హైదరాబాద్, హన్మకొండలో అపార్ట్ మెంట్లు, ఆయన స్వగ్రామం మరిపెడలో భారీ ఎత్తున ఆస్తులు ఉన్నట్టు గుర్తించారు. హన్మకొండ, హైదరాబాద్ లో అపార్ట్ మెంట్లు, మరిపెడలోని ఇంట్లో భారీ ఎత్తున బంగారు, వెండి అభరణాలను స్వాధీనం చేసుకున్నారు. రూ.15 లక్షల ఎఫ్ డీ పత్రాలను అధికారులు గుర్తించారు. ఈవో భిక్షమాచారి అక్రమాలను 'తెలంగాణ ప్రభ' ముందే వెలుగులోకి తీసుకొచ్చింది. గత నెలలో వరుస కథనాలతో అవినీతిని బట్టబయలు చేసింది.

# ఏసీబీకి చిక్కిన ఈవో

- ఆఫీసుతో పాటు ఇంట్లోనూ సోదాలు..
- భారీగా అక్రమ ఆస్తులు ఉన్నట్టు గుర్తింపు
- హైదరాబాద్, హన్మకొండ, మరిపెడ బంగ్లాల్లో అపార్ట్ మెంట్లు, భూములు ఉన్నట్టు గుర్తింపు
- రూ.15 లక్షల ఎఫ్ డీ, బంగారు, వెండి అభరణాల స్వాధీనం
- లంచం కోసం వేధింపులు
- తొలుత దేవాదాయ శాఖకు ఫిర్యాదు
- పట్టించుకోని అధికారులు
- తట్టుకోలేక ఏసీబీని ఆశ్రయించిన సాంబయ్య
- మామూళ్ల మత్తులో అధికారులు!
- 23 ఏళ్లుగా ఒకే దగ్గర విధులు
- ఇటీవలే టెండర్లూ బినామీలకే..
- రూ.15 లక్షల విలువైన తలనీలాలను రూ.6 లక్షలకే కేటాయింపు
- రూ.5 లక్షల ఓవో ఖాతాలోకి..
- ముందే వెలుగులోకి తీసుకొచ్చిన తెలంగాణ ప్రభ



2 లో..



సామాన్యుని ఆయుధం
తెలంగాణ ప్రభ
డిజిటల్
03 Jul 2024 - Page 1

20 ఏళ్లుగా అక్కడే తిష్ట
- నిబంధనలకు తూట్లు.. అక్రమాలకు అందలం..
- ప్రధాన పూజారితో కుమ్మక్కయి అక్రమాలు
- బినామీ పేర్లతో టెండర్లను దక్కించుకుంటున్న వైనం
- పై అధికారులతో 'రహస్య ఒప్పందం'
- టెండర్ ముగిసినా.. కొత్తవారికి నో ఛాన్స్

3 లో

గుంజేడులో అవినీతి ఈవో

## 'తెలంగాణ ప్రభ' కథనాలతో కదలిక..

గుంజేడు ఆలయ ఈఓ భిక్షమాచారి చేస్తున్న అరాచ అక్రమాస్తులను తెలంగాణ ప్రభ నెల రోజుల క్రితమే గుర్తించింది. 'గుంజేడులో అవినీతి ఈవో' 'టెండర్ కు అడ్డదారులు' 'హుండీలకు గండి' పేరిట వరుస కథనాలు ప్రచురించింది. అయినా.. ఈవో తన పద్ధతిని మార్చుకోలేదు. సాంబయ్యను లంచం పేరిట వేధించడం మానకపోవడంతో ఏసీబీని ఆశ్రయించాడు. కొత్తగూడతో పాటు మహబూబాబాద్, వరంగల్ జిల్లాల్లో సంచలనంగా మారింది.



# రైతు రుణమాఫీపై శ్వేతపత్రం విడుదల చేయాలి

- కేంద్ర రక్షణ శాఖ సహాయ మంత్రి బండి సంజయ్,
- చండీయాగంలో పాల్గొన్న బండి

**తెలంగాణ ప్రభ (సిరిసిల్ల) :** రైతు రుణమాఫీ పై రాష్ట్ర ప్రభుత్వం శ్వేతా పత్రం విడుదల చేయాలని కేంద్ర రక్షణ శాఖ సహాయ మంత్రి, బిజెపి నాయకులు బండి సంజయ్ అన్నారు. ఆదివారం రాజన్న సిరిసిల్ల జిల్లా సిరిసిల్లలోనీ శ్రీ శివ భక్త మార్కండేయ ఆలయంలో జరుగుతున్న చండి మహా యాగంలో పాల్గొన్న అనంతరం మీడియాతో మాట్లాడారు. కాంగ్రెస్ ప్రభుత్వం 40 వేల కోట్ల రుణమాఫీ చేస్తామని చెప్పి రాష్ట్ర బడ్జెట్లో 26 వేల కోట్లు కేటాయిస్తున్నామని చెప్పి రూ.16,000 కోట్లు మాత్రమే మాఫీ చేశారని ఆరోపించారు. 70శాతం రైతులకు రుణమాఫీ జరగలేదని అన్నారు. లక్ష రూపాయల రుణమాఫీ చేస్తామని చెప్పిన టిఆర్ఎస్ మాటలు నమ్మి అప్పుల పాలైన రైతులు రెండు లక్షలు మాఫీ చేస్తామన్న కాంగ్రెస్ మాటలు నమ్మి మోసపోయారని అన్నారు. కాంగ్రెస్ పార్టీ చెబుతున్న మాటలను ప్రజలు నమ్మే పరిస్థితిలో లేరని అన్నారు. ప్రజలు వాస్తవాలను గమనిస్తున్నారని రైతులు ఇబ్బందుల్లో ఉన్నారని అన్నారు. రాష్ట్ర ప్రభుత్వానికి చిత్తశుద్ధి ఉంటే శ్వేతా పత్రం విడుదల చేయాలని డిమాండ్ చేశారు. సమావేశంలో పలువురు బిజెపి నాయకులు పాల్గొన్నారు.



## గోమాతకు వైద్య చికిత్స

**తెలంగాణ ప్రభ (కోటగిరి) :** కోటగిరి మండల కేంద్రంలో ఆదివారం తెల్ల రవన్న యువసేన ఆధ్వర్యంలో గోమాతకు వైద్య చికిత్సలు నిర్వహించారు. గ్రామంలోని దేవుడు ఆవు అస్వస్థత గురి కావడంతో తెలుసుకున్న తెల్ల రవన్న యువసేన సభ్యులు విషయాన్ని గోపాల మిత్ర పశు వైద్యుడు డాక్టర్ గాయక్వాడ్ రాముకు తెలియజేయగా ఘటన సలానికి చేరుకొని ఆయన గోమాతకు వైద్య చికీత్సలు జరిపారు. సెలైన్ ను ఎక్కించారు. అరగంటలో గోమాత కోలుకోవడంతో పశు వైద్యుడు రాముకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో తెల్ల రవన్న యువసేన అధ్యక్షులు తెల్ల రవికుమార్ బిజెపి నాయకులు గాండ్ల శ్రీనివాస్ చిత్తరి రాజు యువసేన సభ్యులు కప్ప సంతోష్ బొట్టే సాయి తేజ బర్ల అర్పిత్ మోసెట్టి వర్షిత్ దామరంచ సంతోష్ పాల్గొన్నారు.

# ఏసీబీకి చిక్కిన ఈఓ

- ఆఫీసుతో పాటు ఇంట్లోనూ సోదాలు..
- భారీగా అక్రమ ఆస్తులు ఉన్నట్లు గుర్తింపు
- ముందే వెలుగులోకి తీసుకొచ్చిన తెలంగాణ ప్రభ









**తెలంగాణ ప్రభ, వరంగల్ ప్రతినిధి :** మహబూబాబాద్ జిల్లా కొత్తగూడ మండలంలోని ముసలమ్మ దేవాలయంలో ఆదివారం ఏసీబీ అధికారులు దాడులు నిర్వహించారు. గుంజేడు ముసలమ్మ దేవాలయంలో ఈవోగా పని చేస్తున్న భిక్షమాచారి ఆలయ పరిధిలో పూజా సామగ్రి దుకాణం నిర్వహించే నల్లపు సాంబయ్య అనే వ్యక్తి వద్ద డబ్బులు డిమాండ్ చేసినట్లు తెలుస్తున్నది. ఈ క్రమంలో బాధితుడు ఏసీబీని ఆశ్రయించగా.. పక్కా ప్లాన్ ప్రకారం ఈవోని పట్టుకున్నారు.రూ.20వేలు ఇస్తుండగా ఏసీబీ అధికారులు పట్టుకున్నారు. ఇదిలా ఉంటే హన్మకొండలోని ఈవో నివాసంలోనూ దాడులు చేసి సోదాలు చేశారు. ఈ దాడుల్లో ఆలయానికి సంబంధించిన పలు సామగ్రి లభించింది.అక్రమాస్తులతో భారీ ఎత్తున ఆస్తులు కూడ బెట్టినట్లు ఏసీబీ గుర్తించింది. హైదరాబాద్, హన్మకొండలో అపార్ట్ మెంట్లు, ఆయన స్వగ్రామం మరిపెడలో భారీ ఎత్తున ఆస్తులు ఉన్నట్లు గుర్తించారు. హన్మకొండ, హైదరాబాద్ లో అపార్ట్ మెంట్లు, మరిపెడలోని ఇంట్లో భారీ ఎత్తున బంగారు, వెండి అభరణాలను స్వాధీనం చేసుకున్నారు. రూ.15 లక్షల ఎఫ్ డీ పత్రాలను అధికారులు గుర్తించారు. ఈవో భిక్షమాచారి అక్రమాలను 'తెలంగాణ ప్రభ' ముందే వెలుగులోకి తీసుకొచ్చింది. గత నెలలో వరుస కథనాలతో అవినీతిని బట్టబయలు చేసింది.

### లంచం కోసం వేధింపులు..

గుంజేడు ముసలమ్మ దేవాలయం వద్ద నల్లపు సాంబయ్య మూడేళ్లుకా కిరాణం దుకాణం నడుపుకుంటూ ఉపాధి పొందుతున్నారు. దేవాలయ పరిసర ప్రాంతాల్లో దుకాణం నడుపుకుంటున్నందుకు నిబంధల మేరకు టెండర్ దక్కించుకున్నాడు. ఇది కాక తనకు లంచం ఇవ్వాలంటూ ఈవో భిక్షమాచారి లంచం డిమాండ్ చేసేవాడు. పలుమార్లు వ్యతిరేకించినా.. భిక్షమాచారి ఒత్తిడి పెంచడంతో సాంబయ్య తట్టుకోలేక పోయాడు. ఈవోపై జూన్ 28న దేవాదాయ శాఖ రాష్ట్ర కమిషనర్ కు ఫిర్యాదు చేశారు. కానీ, కొన్ని రోజుల పాటు శాఖ పరమైన చర్యలు లేక పోవడంతో సాంబయ్య పలు మార్లు వరంగల్ లోని దేవాదాయ శాఖకు వెళ్లి ఫిర్యాదుపై ఆరా తీశాడు. అధికారుల నుంచి నిర్లక్ష్యపూరితం సమాధానం ఎదురైంది. 20 రోజులు క్రితం గుంజేడు పరిధిలోని ఎండోమెంట్ ఇన్ స్పెక్టర్ కవితకు విచారణ చేయమని ఆదేశాలు జారీ అయ్యాయి.కానీ, ఆమె ఎటువంటి చర్యలు, విచారణ చేపట్టలేదు. ఈవో భిక్షమాచారి తనకు ఉన్న ఆర్థిక, రాజకీయ అండతో విచారణను అటకెక్కించారు. ఆయన ఇచ్చిన మాముళ్ల మత్తులో అధికారులు ఊగుతున్నారు. ఫలితంగా విసిగి వేసారిన సాంబయ్య ఏసీబీయే సరైన మార్గమని నిర్ణయించుకున్నాడు.

### పక్కా ప్లాన్ ప్రకారం..

45 రోజులు వేచి చూసిన బాధితుడు.. ఈవోకు బుద్ధి చెప్పాలని నిర్ణయించుకున్నాడు. ఏసీబీని ఆశ్రయించిన



సాంబయ్య, ఈవోను పక్కా ప్లాన్ ప్రకారం పట్టించాడు. ఈవో లంచం అడిగిన వీడియోలు, ఆడియో రికార్డింగ్ ఆధారాలను ఏసీబీకి అందించాడు. ఆదివారం రూ.20 వేల నగదు ఇస్తూ.. రెడ్ హ్యాండెడ్ గా పట్టించాడు. ఈవో పట్టుబడడంతో గుంజేడు పరిధిలోని వ్యాపారులు, ఆలయ సిబ్బంది, బాధితులు ఊపిరి పీల్చుకుంటున్నారు. పదేపదే తమను లంచం పేరుతో పీల్చుకు తింటున్నాడని వారు వాపోతున్నారు. రెండు దశాబ్దాలకు పైగా తమను పదేపదే హింసిస్తూ.. ఆర్థికంగా పీడించే వారని వారు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

### 23 ఏళ్లుగా ఒకే దగ్గర విధులు

ఏ ఉద్యోగి అయినా.. ఒక దగ్గర మూడేళ్లు లేదా మిన హాయింపుతో ఐదు, ఆరేళ్లు విధులు నిర్వహిస్తుంటారు.


## 'తెలంగాణ ప్రభ' కథనాలతో కదలిక

**గుంజేడు ఆలయ ఈఓ భిక్షమాచారి చేస్తున్న అరాచ అక్రమాస్తులను తెలంగాణ ప్రభ నెల రోజుల క్రితమే గుర్తించింది. 'గుంజేడులో అవినీతి ఈవో' 'టెండర్ కు అడ్డదారులు' 'హుండీలకు గండి' పేరిట వరుస కథనాలు ప్రచురించింది. అయినా.. ఈవో తన పద్ధతిని మార్చుకోలేదు. సాంబయ్యను లంచం పేరిట వేధించడం మానకపోవడంతో ఏసీబీని ఆశ్రయించాడు. కొత్తగూడతో పాటు మహబూబాబాద్, వరంగల్ జిల్లాల్లో సంచలనంగా మారింది.**

కానీ, గుంజేడు ముసలమ్మ ఈవో భిక్షమాచారి 23 ఏళ్లుగా ఒకే దగ్గర తిష్ట వేసి కూర్చొన్నారు. అందిన కాడికి దోచుకుంటూ.. అక్రమార్జనకు మరిగాడు. ఎవరు ప్రశ్నించినా.. తనకు ఉన్న ఆర్థిక, రాజకీయ పలుకుబడితో నోరు మూసించేవారు. ఈయన అక్రమాలపై ప్రశ్నించిన ఓ ప్రజాప్రతినిధిని ఈవో ముప్పు తిప్పలు పెట్టినట్టుగా గుంజేడులో భారీ ఎత్తున ప్రచారం జరుగుతున్నది.

### టెండర్లూ బినామీలకే..

ఇటీవలే గుంజేడులో నిర్వహించిన అన్ని రకాల టెండర్లలోనూ ఈవో భిక్షమాచారి తన బినామీలకే ఇప్పించుకుని ప్రభుత్వ ఆదాయానికి భారీగా గండి కొట్టాడు. తలనీలాలు పోగు చేసుకునేందుకు గతేడాది టెండర్ లో రూ.15 లక్షలకు పోగా.. ప్రస్తుతం ఈవో భిక్షమాచారి లాబియింగ్ తో తన బినామీలకు కేవలం రూ.6 లక్షలకే దక్కించుకుని అందులో మిగిలిన రూ.9 లక్షల్లో ఈవో రూ.5 లక్షలు దండుకున్నాడు. కొబ్బరికాయల టెండర్ గతేడాది రూ.10.29 లక్షలకు అమ్ముడు పోగా.. ఈసారి మాత్రం టెండర్లనూ ఏడు సార్లు వాయిదా వేసి దరఖాస్తుదారులు విసిగి వేసారేలా చేశాడు. అయినా వచ్చిన కొంత మంది టెండర్ దారులకు ఫోన్ చేసి టెండర్ లో పాల్గొనొద్దంటూ.. బెదిరింపులకు పాల్పడ్డాడు. తనకు ఉన్న అధికారాలు, పై స్థాయి అధికారుల అండదండలతో తన బినామీలకే రూ.8.52 లక్షలకు టెండర్లను దక్కించుకున్నాడు. తద్వారా ప్రభుత్వానికి ఈవో భారీ ఎత్తున నష్టం కలిగించాడు.



- కొబ్బరి కాయలు, కొబ్బరి చిప్పలు, ధాన్యం సేకరణ టెండర్లన్నీ తనవే..
- పేరు మాత్రం వేరే వ్యక్తులది
- ప్రశ్నిస్తే బెదిరింపులు ఆయన నైజం
- టెండర్ దారులు, సాంబయ్యపై ఎదురుదాడి
- హుండీలు ఆయన ఇంట్లోనే..
- నెలకు రూ.2 లక్షల ఆదాయం
- ఎవరూ చూడకుండా పెద్ద నోట్లు, అభరణాల చోరీ
- హలాల్ ఆదివాసీ సంస్కృతికి విరుద్ధం
- రూ.50 వేల కక్కుర్తికి అనుమతులు
- నిబంధనలకు విరుద్ధంగా బహుళ పురోహిత్యం
- 'తెలంగాణ ప్రభ' వద్ద ఆడియో, వీడియో రూపంలో పూర్తి ఆధారాలు

తెలంగాణ ప్రభ, వరంగల్ : గుంజేడు ముసలమ్మ ప్రధాన పూజారి నర్సయ్య ఆలయానికే శఠగోపం పెడుతున్నాడు. ముసలమ్మ ఆలయ ఆదాయానికి గండి కొడుతూ.. అక్రమార్జనలో ఆరితేరాడు. ఈవో భిక్షమాచారితో కుమ్మక్కై వారిద్దరూ టెండర్ల దగ్గరి నుంచి హలాల్ వరకూ పంపకాలు చేసుకుని దోచుకున్నారు. కొబ్బరికాయలు, కొబ్బరి చిప్పలు, ధాన్యం సేకరణ ల టెండర్లన్నీ ప్రధాన పూజారివే. పేరుకు బినామీలను పెట్టి వెనక చక్రం తిప్పేది మాత్రం ప్రధాన పూజారి నర్సయ్య మాత్రమే. అయ్యగారి లీలలు అన్ని ఇన్నీ కావు. కాసుల కక్కుర్తికి తన జాతికి విరుద్ధమైన హలాల్ ను కూడా అనుమతించి ఆదివాసీ సాంప్రదాయాన్ని మంటలో కలిపాడు. దేవాదాయ శాఖ ప్రకారం రిజిస్టర్ పూజారి నర్సయ్య మాత్రమే. కానీ, గుంజేడు గ్రామానికి చెందిన మరో ఆదివాసీ వ్యక్తిని పురోహిత్యంలో నర్సయ్య భాగస్వామ్యం చేస్తున్నాడు. ఇది ఆదివాసీ, ప్రభుత్వ విధానాలకు వ్యతిరేకం.

# ఆలయానికి శఠగోపం!

## అక్రమార్జనలో ప్రధాన పూజారి నర్సయ్య

**మూడు టెండర్లూ ఆయనవే..**

గుంజేడు ముసలమ్మ ఆలయంలోని కొబ్బరి కాయలు అమ్మకం, చిప్పలు, ధాన్యం సేకరణ పేపర్ పై వేరే పేరు ఉన్నా.. క్షేత్రస్థాయిలో యాజమాన్యం మాత్రం ప్రధాన పూజారి నర్సయ్యదే. ఆయనే స్వయాన ఈ విషయాన్ని ఒప్పుకున్నారు. కావాలంటే 'తెలంగాణ ప్రభ'ను సంప్రదిస్తే కావాల్సిన ఆధారాలు ఆడియో, వీడియో రూపంలో అందజేస్తాం. ప్రధాన పూజారి సతీమణి స్వయాన కొబ్బరికాయలు అమ్ముతున్నారు. ఈవోతో కుమ్మక్కైన నర్సయ్య కొబ్బరి కాయలు, చిప్పలు, ధాన్యం సేకరణకు సంబంధించిన టెండర్లను తక్కువ ధరకు దక్కించుకున్నారు. గతేడాది కొబ్బరి కాయలు రూ.10.29 లక్షలకు టెండర్ పోగా.. ఈ ఏడాది రూ.8.52 లక్షలకే చేజిక్కించుకున్నాడు. ఇలా ఒక్క టెండర్ లోనే రూ.లక్షన్నరకు పైగా నష్టపరిచారు.

**బెదిరింపులు ఆయన నైజం..**

ప్రధాన పూజారి నర్సయ్య తన అక్రమార్జనకు ఎదురొచ్చిన వారిని బెదిరిస్తూ దందాను సాగిస్తున్నాడు. ఆదివారం ఈవో ఏసీబీకి చిక్కడంతో నర్సయ్య, బాధితుడు సాంబయ్యపై తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. ఒకానొక దశలో సాంబయ్యపై దాడి చేయబోయాడు. పోలీసులు ఉండడంతో ప్రమాదం తప్పింది. లేదంటే నర్సయ్య, తన అనుచర గణం సాంబయ్యపై దాడికి దిగేవారే. పరిస్థితిని గమనించిన పోలీసులు నర్సయ్యను పోలీస్ వాహనంలో అక్కడి నుంచి తరలించారు. ఇటీవలే నిర్వహించిన కొబ్బరికాయ టెండర్ల సమయంలోనూ ఇదే రీతిన స్పందించారు. 'ఎవరూ టెండర్ దారులు పాల్గొనొద్దు. ఎవరైనా పాల్గొంటే.. మంచిగా ఉండదు' అంటూ హెచ్చరికలు జారీ చేశారు.

**హుండీలు ఆయన ఇంట్లోనే..**

సాధారణంగా ఏ ఆలయంలోనైనా హుండీలు ఆలయ పరిధిలోని స్ట్రాంగ్ రూములలో భద్రపరుస్తారు. కానీ, గుంజేడులో చిత్రంగా ప్రధాన పూజారి నర్సయ్య ఇంట్లోనే భద్రపరుస్తున్నారు. ఇదే అదునుగా భావించిన నర్సయ్య, ఈవో భిక్షమాచారిలు ఎవరూ లేనప్పుడు వాచ్ మెన్ ను ఇంటి వెలుపల కాపాలా పెట్టి హుండీ లోని వెండి, ఖరీదైన అభరణాలతో పాటు పెద్ద నోట్లను చోరీ చేస్తున్నారు. తర్వాత యథావిధిగా సీల్ వేసి ఏం తెలియనట్టుగా వ్యవహరిస్తున్నారు. వీరి చేతివాట ప్రదర్శన తర్వాత ప్రభుత్వ లెక్కల మేరకు నెలకు రూ.2 లక్షల ఆదాయం హుండీల సమకూరుతున్నట్టు లెక్కలు చెబుతున్నాయి. నిజానికి వారి దొంగతనాన్ని పరిగణలోకి తీసుకుని లెక్కిస్తే మరింత అవకాశం ఉన్నది.

**హలాల్‌కు అనుమతులు**

ఆదివాసీ సాంప్రదాయాన్ని పాటించే గుంజేడులో నిబంధనలకు నర్సయ్య తిలోదకాలు ఇచ్చాడు. కొత్తగూడ మండలోని గాంధీనగర్ కు చెందిన ముస్లింలకు చెందిన ముగ్గురు వ్యక్తుల వద్ద కాసులు వసూలు చేస్తున్నారు. కోళ్లు అమ్ముకున్న వారి నుంచి నెలకు రూ.50 వేలు, కోసిన వారికి రూ.30 వేలు, నీళ్లు కాగబెట్టి, కాపి చికెన్ కొట్టిన వారి నుంచి రూ.20 వేలను వసూల్ చేశారు. అభిషేకం అనేది కూడా ఆదివాసీ సాంప్రదాయంలో లేదు. కానీ, అభిషేకం పేరిట నర్సయ్య నగదు వసూలుకు పాల్పడుతున్నాడు. ప్రభుత్వ నిబంధనల మేరకు రిజిస్టర్ అయిన పురోహితుడు మాత్రమే పురోహిత్యం చేయాల్సి ఉంటుంది. కానీ, నర్సయ్య తన అనుచరుడైన కొత్తగూడకు చెందిన ఆదివాసీ వ్యక్తిని పురోహితుడిగా సేవలు నిర్వహించేందుకు అవకాశం కల్పించారు. దీనిపై ఆదివాసీ సంఘాల నుంచి తీవ్ర వ్యతిరేకత వ్యక్తం అవుతున్నది.



# కోదండరామ్‌ను కలిసిన టీఆర్టీఎఫ్ నేతలు

**తెలంగాణ ప్రభ (సిరిసిల్ల) :** ఎమ్మెల్సీగా బాధ్యతలు స్వీకరించిన ప్రొఫెసర్ కోదండ రామ్ ను టి ఆర్ టి ఎఫ్ నేతలు మర్యాదపూర్వకంగా హైదరాబాదులోని ఆయన నివాసంలో ఆదివారం కలిశారు. పుష్పగుచ్చం అందించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా టిఆర్టిఎఫ్ జిల్లా అధ్యక్షులు బుర్ర కృష్ణ ప్రసాద్ గౌడ్ మాట్లాడుతూ విద్యారంగంలో విశేష అనుభవం ఉన్న కోదండరాం నేతృత్వంలో విద్యా సమస్యల పట్ల సానుకూలంగా స్పందించి పరిష్కారం చూపాలని కోరుకుంటున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో కటకం రమేష్, మా రెడ్డి అంజిరెడ్డి, కావలి అశోక్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.



# బోరు మోటారును ప్రారంభించిన యువకులు

**తెలంగాణ ప్రభ (కోటగిరి) :** కోటగిరి మండల కేంద్రంలోని బీసీ కాలనీలోని మీదిగల్లి స్మశాన వాటికలో ఆదివారం కాలనీ యువకులు సింగిల్ మోటర్ ను ప్రారంభించారు. స్మశాన వాటికలో అంత్యక్రియలు జరిగిన అనంతరం నీటి వసతి లేక ఇబ్బందులు ఏర్పడుతున్నాయని గతంలో ఎంపీపీ వల్లేపల్లి సునీత శ్రీనివాస్ కు మీదిగల్లి వాసులు విజ్ఞప్తి చేయడంతో స్పందించిన ఎంపిపి బోరును వేయించడం జరిగిందన్నారు. మోటార్ను బిగించి మీదిగల్లి వాసులు మోటారును ప్రారంభించారు. అంత్యక్రియలకు ఇబ్బందులు లేకుండా బోరు మోటార్ను ఏర్పాటు చేయించిన మాజీ ఎంపీపీ వల్లేపల్లి సునీత శ్రీనివాస్ కు కాలనీ ప్రజల తరఫున యువకులందరం కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మీదిగల్లి కాలనీ వాసులు తెల్ల రవికుమార్ బిజెపి మండల అధ్యక్షులు నవీన్ శ్రీనివాస్ నవీన్ శ్యాంసుందర్ రాజు చిన్న అరవింద్ ప్రశాంత్ తదితరులు పాల్గొన్నారు.



## పాపన్నకు ఘన నివాళి

**తెలంగాణ ప్రభ, (సిరిసిల్ల) :** సర్దార్ సర్వాయి పాపన్నగౌడ్ జయంతిని పురస్కరించుకుని సిరిసిల్ల బైపాస్ రోడ్డులో గల పాపన్న విగ్రహానికి.. తెలంగాణ రాష్ట్ర గౌడ సమన్వయ సంఘం రాజన్న సిరిసిల్లా జిల్లా అధ్యక్షుడు గుగ్గిల్ల జగన్ గౌడ్ పూల మాలలు వేసి నివాళులర్పించారు. పాపన్న గౌడ్ సొంత గ్రామం సర్వాయి పేట నుంచి కిలాషా పూర్ కోట వరకు పర్యాటక క్షేత్రంగా అభివృద్ధికి మొదటి విడతగా తెలంగాణ ప్రభుత్వం రూ.4.70 కోట్లు మంజూరు చేయించిన గౌడ కుల రత్నం, కరీంనగర్ ముద్దుబిడ్డ, రవాణ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ గౌడ్ రాజన్న సిరిసిల్లా జిల్లా పక్షాన కృతజ్ఞతలు తెలిపారు.

# సర్వాయి పాపన్నగౌడ్ గ్రామానికి మంచి గుర్తింపు

- పర్యాటక కేంద్రంగా సర్వాయిపేట
- రూ.4.70 కోట్లు మంజూరు చేసిన టూరిజం కార్పొరేషన్
- ఫలించిన మంత్రి పొన్నం ప్రభాకర్ కృషి
- కాంగ్రెస్ పార్టీ కరీంనగర్ పార్లమెంట్ ఇన్‌ఛార్జి వెలిచాల రాజేందర్ రావు



**తెలంగాణ ప్రభ, (సిరిసిల్ల) :** సర్వాయిపేట్ కోట అభివృద్ధితోపాటు సర్వాయిపేట్ నుండి కిలాష్ పూర్ కోట వరకు సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ ఉన్న ప్రాంతాలు పర్యాటక కేంద్రంగా రాష్ట్ర ప్రభుత్వం తీర్చిదిద్దడం వల్ల ప్రపంచంలోనే సర్వాయిపేటకు మంచి గుర్తింపు వస్తుందని కాంగ్రెస్ పార్టీ కరీంనగర్ పార్లమెంటు నియోజకవర్గ ఇన్చార్జి వెలిచాల రాజేందర్ రావు ఆదివారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. బహుజన రాజ్యాధికార పోరాటయోధుడు సర్వాయి పాపన్న స్వగ్రామం సర్వాయిపేట తో పాటు అక్కడి గుట్టను పర్యాటక కేంద్రంగా తీర్చిదిద్దేందుకు రాష్ట్ర పర్యాటక అభివృద్ధి కార్పొరేషన్ 4.70 కోట్ల రూపాయలు మంజూరు చేస్తూ జీవో జారీ చేయడం హర్షనీయమని తెలిపారు. పాపన్న గౌడ్ జయంతి సభలో రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి ఈ ప్రకటన చేయడం ముదావహమన్నారు. పాపన్న వర్ధంతి, జయంతి వేడుకలను ప్రభుత్వాలు నామమాత్రంగా జరుపుతూ వచ్చాయే తప్ప చిత్తశుద్ధిని కనబరిచలేకపోయాయని ఆయన విమర్శించారు. రాష్ట్ర బీసీ సంక్షేమ, రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ కృషి ఫలితంగా రేవంత్ రెడ్డి ప్రభుత్వం మాత్రమే ఆ మహనీయునికి ఘనమైన నివాళులు అర్పించడమే కాకుండా ఆయన పోరాట పటిమను, పరాక్రమాన్ని గుర్తించిందన్నారు. అదేవిధంగా సర్వాయి పాపన్న గౌడ్ జీవిత చరిత్ర స్ఫూర్తిదాయకంగా నిలుస్తుందని, పర్యటకంగా అభివృద్ధి చేస్తే నా జీవిత చరిత్ర దేశ విదేశాలకు తెలుస్తుందని చెప్పారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గారి నాయకత్వంలో ప్రజా ప్రభుత్వం ట్యాంక్ బండ్ పై పాపన్న గౌడ్ విగ్రహం ఏర్పాటు చేస్తుండడం అభినందనీయమని పేర్కొన్నారు. సర్వాయి పాపన్న వీర గాథను భావితరాలకు అందించాలనే సంకల్పంతో సర్వాయి పేట ను అక్కడి గుట్టను పర్యాటక కేంద్రంగా అభివృద్ధి పరచడానికి అవసరమైన నిధులను ప్రభుత్వం మంజూరు చేసినట్లు ముఖ్యమంత్రి ప్రకటించడం సర్కారు చిత్తశుద్ధికి నిదర్శనమని పేర్కొన్నారు. పర్యాటక అభివృద్ధి కార్పొరేషన్ ద్వారా నిధులను మంజూరు చేయించిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి, పర్యాటక శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు, ఇందుకు కృషి చేసిన మంత్రి పొన్నం ప్రభాకర్ లకు వెలిచాల రాజేందర్ రావు కృతజ్ఞతలు తెలిపారు.



# వస్త్ర పరిశ్రమలో కష్టాలు తొలగిపోవాలి

### బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కల్వకుంట్ల తారక రామారావు

**తెలంగాణ ప్రభ (సిరిసిల్ల) :** సిరిసిల్ల వస్త్ర పరిశ్రమలోని కష్టాలు తొలగిపోవాలని కోరుకుంటున్నట్లు బి ఆర్ ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్, సిరిసిల్ల శాసనసభ్యులు కల్వకుంట్ల తారక రామారావు అన్నారు. ఆదివారం శ్రీ శివ భక్త మార్కండేయ స్వామి దేవాలయంలో జరుగుతున్న చండీ మహాయాగంలో కేటీఆర్ పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గతంలో మార్కండే ఆలయ నిర్మాణం కోసం తన వంతు సహాయం అందించానని రానున్న రోజుల్లో మరింత సహకారం అందిస్తానని తెలిపారు. సిరిసిల్ల వస్త్ర పరిశ్రమలో సంక్షోభాలు తొలగిపోయి అందరూ సుభిక్షంగా ఉండాలని భగవంతుని కోరుకున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో పద్మశాలి సంఘం పట్టణ అధ్యక్షుడు గోలి వెంకటరమణ, బీఆర్ఎస్ పట్టణ అధ్యక్షులు జిందం చక్రపాణి, బొల్లి రామ్మోహన్, పలువురు నాయకులు పాల్గొన్నారు.



# సర్వాయి పాపన్న ఆశయాలను కొనసాగిస్తాం..

### బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కల్వకుంట్ల తారక రామారావు




**తెలంగాణ ప్రభ (సిరిసిల్ల) :** సర్దార్ సర్వాయి పాపన్న ఆశయాలను కొనసాగిస్తామని సిరిసిల్ల శాసనసభ్యులు బిఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కల్వకుంట్ల తారక రామారావు అన్నారు. ఆదివారం సర్వాయి పాపన్న జయంతి సందర్భంగా బైపాస్ రోడ్డులోని నర్సింగ్ కాలేజీ వద్ద పాపన్న విగ్రహానికి పూలమాలవేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా కల్వకుంట్ల తారక రామారావు మాట్లాడుతూ బలహీన వర్గాల నాయకుడుగా సర్వాయి పాపన్న నిరంకుశత్వంపై పోరాడారని అన్నారు. బిఆర్ఎస్ ప్రభుత్వం అధికారంలో ఉన్నప్పుడు కులవృత్తులపై ఆధారపడిన వృత్తిదారులకు చేయూత అందించమని అన్నారు. చెట్టు పన్ను రద్దు చేయడంతో పాటు, వైన్స్ షాప్ లలో 15 శాతం గౌడ్లకు రిజర్వేషన్ కేటాయించమని తెలిపారు. బీసీ వర్గాల సంక్షేమం కోసం గురుకుల పాఠశాలలో ఏర్పాటు చేశామని అన్నారు. ట్యాంక్ బండ్ పై సర్దార్ సర్వాయి పాపన్న విగ్రహాన్ని ఏర్పాటు చేయాలని ఏదైనా ఒక జిల్లాకు సర్వాయి పాపన్న పేరు పెట్టాలని ప్రభుత్వాన్ని కోరారు. కార్యక్రమంలో పలువురు బీఆర్ఎస్, గౌడ సంఘాల నాయకులు పాల్గొన్నారు.



**కోటగిరి మండల కేంద్రంలో ..**

**తెలంగాణ ప్రభ (కోటగిరి) :** కోటగిరి మండల కేంద్రంలో మండల గౌడ సంఘం, తెలంగాణ రాష్ట్ర గీత పని వారి సంఘం ఆధ్వర్యంలో గీత పరిశ్రమ సహకార సంఘం భవనంలో గౌడ జాతి ముద్దుబిడ్డ బహుజన నాయకుడు సర్దార్ సర్వాయి పాపన్నగౌడ్ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించి 374 వ జయంతిని ఘనంగా నిర్వహించారు. కార్యక్రమంలో కోటగిరి టిపిఎస్ అధ్యక్షులు డి శంకర్ గౌడ్, ఉపాధ్యక్షులు అరుణ్ కుమార్ గౌడ్, టిజి రాష్ట్ర గీతా పని వాళ్ళ సంఘం రాష్ట్ర కార్యదర్శి ఏ. విఠల్ గౌడ్, మండల గౌడ సంఘం నాయకులు వెంక గౌడ్ పండరి గౌడ్ శ్రీధర్ గౌడ్ సురేష్ గౌడ్ రాజా గౌడ్ ప్రకాష్ గౌడ్ మల్లేష్ గౌడ్ సుదర్శన్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

# పోచమ్మ తల్లికి ఘనంగా బోనాలు



**తెలంగాణ ప్రభ (కుత్బుల్లాపూర్) :** దుండిగల్ మున్సిపాలిటీలోని 'శ్రీశ్రీశ్రీ రాజరాజేశ్వరి పోచమ్మ దేవాలయం' బోనాల వేడుకల కార్యక్రమానికి ఎమ్మెల్యే కె.పి. వివేకానంద్ ముఖ్య అతిథిగా హాజరై అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే కె.పి.వివేకానంద్ మాట్లాడుతూ రాజరాజేశ్వరి అమ్మవారి దయతో ప్రజలంతా సంతోషంగా ఉండాలన్నారు. శక్తి స్వరూపిణి అయిన అమ్మవారి కొలవడం ద్వారా అష్టైశ్వర్యాలు సిద్ధిస్తాయన్నారు. ఈ కార్యక్రమంలో జీహెచ్ఎంసీ డివిజన్ అధ్యక్షులు రుద్ర అశోక్, పుప్పాల భాస్కర్, కౌన్సిలర్ జక్కుల శ్రీనివాస్, పాక్స్ మాజీ వైస్ చైర్మన్ నల్తూరి కృష్ణ, ఆలయ కమిటీ సభ్యులు బండారి మహేష్,ఈ.శ్రీనివాస్, శ్రీనివాస్ గౌడ్, యు. కృష్ణ, నర్సింగ్ గౌడ్, నల్తూరి శ్రీకాంత్, యాదగిరి, మంత్రి యాదగిరి, రామరాజు, వెంకటేష్, కుమార్, తదితరులు పాల్గొన్నారు.




# మహిళ కార్మికులకు న్యాయం

**తెలంగాణ ప్రభ (కుత్బుల్లాపూర్) :** గాంధీనగర్ ఇండస్ట్రీ ఏరియాలో జీవన్ పాలిమర్ కంపెనీలో 24 మంది మహిళ కార్మికురాలు గత కొన్ని సంవత్సరాలుగా నుండి పని చేయడం జరుగుతుంది... శ్రీ జీవన్ పాలిమర్ కంపెనీ లో పాత మేనేజ్ మెంట్ వెళ్లిపోవడంతో కొత్త మేనేజ్ మెంట్ రావడంతో కంపెనీలో పని చేస్తున్న 24 మంది మహిళా కార్మికురాలకు రావాల్సిన మే, జూన్ రెండు నెలల వేతనం రావాల్సి ఉండగా ఏదో రకంగా మభ్యపెడుతూ ఇబ్బందులకు గురి చేస్తూ మహిళ కార్మికురాలను బయటకు పంపించేవారు.. మహిళ కార్మికురాళ్లకు ఏం చేయాలో అర్థం కాక ఎవరైతే మనకు న్యాయం చేస్తారో అని తోటి కార్మికుల ద్వారా తెలుసుకొని బిఆర్ టియు రాష్ట్ర కార్మిక నాయకుడు శ్రమశక్తి అవార్డు గ్రహీత రవిసింగ్ అతని గురించి తెలుసుకొని రవిసింగ్ ఆఫీస్ వద్దకు వెళ్లి మహిళ కార్మికురాలకి జరిగిన అన్యాయం గురించి చెప్పుకున్నారు, ఆ తర్వాత వెంటనే స్పందించిన, రవిసింగ్ హుటాహుటిన, 'శ్రీ జీవన్ పాలిమర్ కంపెనీ దగ్గరికి వెళ్లి పాత,నూతన మేనేజ్ మెంట్ తో మాట్లాడి మహిళ కార్మికురాళ్లకి రావలసిన వేతనం గురించి పలుమార్లు చర్చించి, మహిళ కార్మికురాలకి మే నెల వేతనం ఇప్పించడం జరిగింది. అలాగే జూన్ నెల ఒక వారం టైం ఇవ్వమని కంపెనీ మేనేజ్ మెంట్ కార్మిక నాయకుడు రవిసింగ్ తో చెప్పడంతో కార్మిక నాయకుడు రవిసింగ్ మేనేజ్ మెంట్ మాటకు విలువ వచ్చి ఒక వారం మహిళా కార్మికురాలకు మీకు మిగతా నెల కూడా ఇప్పించే బాధ్యత నాది అని హామీ ఇవ్వడంతో మహిళా కార్మికులు సంతోషం వ్యక్తం చేశారు. మహిళ కార్మికురాలు మాట్లాడుతూ మాకు న్యాయం చేసిన కార్మిక నాయకుడు రవిసింగ్ కి మా తరపున, మా కుటుంబ సభ్యుల తరపున ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు... ఈ కార్యక్రమంలో అనిల్, సుదర్శన్, జగన్, కిరణ్, తదితరులు పాల్గొన్నారు.

## పాకిస్థాన్‌లో పుట్టి
# తెలుగు తెరకు



తెలుగు తెరపై మరో కొత్త భామ మెరవబోతోంది. ప్రభాస్-హను రాఘవపూడి కాంబినేషన్‌లో రాబోతున్న సినిమాలో ఇమాన్ ఇస్మాయిల్ నాయికగా నటించబోతోంది. మైత్రీ మూవీ మేకర్స్ నిర్మిస్తున్న ఈ సినిమా నిన్ననే ప్రారంభమైంది. పాన్ ఇండియా స్థాయిలో నిర్మిస్తున్న ఈ మూవీతో ఇమాన్ టాలీవుడ్‌లో అరంగేట్రం చేస్తోంది. పీరియాడికల్ డ్రామా అయిన ఈ మూవీలో ప్రభాస్ జవానుగా కనిపించబోతున్నాడు. ఈ మూవీ కోసం రామోజీ ఫిలింసిటీలో భారీ సెట్‌ను కూడా నిర్మించారు. ఇక, ఇమాన్‌కు సంబంధించి ఓ ఆసక్తికరమైన విషయం కూడా ఉంది. పాకిస్థాన్‌లో జన్మించిన ఆమె ఢిల్లీలో స్థిరపడింది. మంచి డ్యాన్సర్ కూడా. ఆన్‌లైన్‌లోనూ ఆమెకు మంచి ఫాలోయింగ్ ఉంది. చూడ్డానికి ఆమె సౌందర్యలా ఉందని, పెద్ద హీరోయిన్ కావడం పక్కా అంటూ అప్పుడే సోషల్ మీడియాలో కామెంట్లు వినిపిస్తున్నాయి.